అధిక రాబడి పేరుతో మోసం.. ఇద్దరి అరెస్టు

సిటీబ్యూరో: తమ కంపెనీలో పెట్టుబడిపెడితే అధిక రాబడి వస్తుందని నమ్మించి అమాయకుల వద్ద నుంచి రూ. 1.02 కోట్లు వసూళ్లు చేసి, బిచాణా ఎత్తేసిన ఇద్దరు మోసగాళ్లను సైబరాబాద్ ఆర్థిక నేర విభాగం పోలీసులు అరెస్టు చేశారు. డీసీపీ ప్రసాద్ కథనం ప్రకారం.. గోపన్‌పల్లికి చెందిన చంద్రశేఖర్, సునీత దంపతులు. మాదాపూర్‌లో అమెకాన్ డెవలపర్స్ పేరుతో రియల్‌ఎస్టేట్ కంపెనీ ప్రారంభించారు. తమ కంపెనీలో 13 నెలల కాలపరిమితితో పెట్టుబడి పెడితే వారికి అధిక రాబడి చెల్లిస్తామని నమ్మించి పలువురిని మోసం చేశారు. బాధితులు ఫిర్యాదు చేయగా.. నిందితులిద్దరినీ బుధవారం పోలీసులు అరెస్టు చేశారు.

కెనరా బ్యాంక్
(భారత ప్రభుత్వ రంగ సంస్థ)
సిండికేట్ Syndicate

కెనరా బ్యాంక్
స్పెషలైజ్డ్ అస్సెట్ రికవరీ మేనేజ్‌మెంట్ బ్రాంచ్: హుబ్బల్లి.

Ref: CB/ARMB/HUB/F.No-24/2024-25/DK

స్థిరాస్తుల అమ్మకం కొరకు వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) & 9కు నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల విక్రయానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన.

సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన/చార్జ్ చేయబడిన కెనరా బ్యాంక్, కాలబురగి మెయిన్ బ్రాంచ్ యొక్క అధీకృత అధికారిచే నిర్మాణాత్మక స్వాధీనం చేసుకోబడిన దిగువ తెలిపిన స్థిరాస్తులు **రుణగ్రహీత/హామీదారు (1) M/s మానసాదేవి బేకర్స్, ప్రైవేట్ లిమిటెడ్, కార్యలయం: 6-3-855/10/ఎ, 4ఎ, సమాజ్‌పతీజీ అపార్ట్‌మెంట్స్, నీరజ్ పబ్లిక్ స్కూల్ లేన్ సమీపాన, గ్రీన్ పార్క్ హోటల్ ఎదురుగా, అమీర్‌పేట్, హైదరాబాద్-500016,** తెలంగాణ మరియు **హామీదారులు: 1) శ్రీ విష్ణు దత్తగుప్తా, డైరెక్టర్, 2) శ్రీ అజయ్ కుమార్ అగర్వాల్, డైరెక్టర్, 3) శ్రీ విశేష్ గుప్తా, డైరెక్టర్, 4) శ్రీమతి కరుణ అగర్వాల్, డైరెక్టర్, 5) శ్రీమతి ఆషా గుప్తా నుండి కెనరాబ్యాంక్, స్పెషలైజ్డ్ అస్సెట్ రికవరీ మేనేజ్‌మెంట్ బ్రాంచ్, హుబ్బల్లికి ఉన్నబకాయి రూ. 7,07,43,053/- (ఏడు కోట్ల ఏడు లక్షల నలభై మూడు వేల యాభై మూడు రూపాయలు మాత్రమే) ప్లస్ 01-07-2024 నుండి తదుపరి వడ్డీ మరియు వ్యయాలు/చార్జీలు రాబట్టుకొనుటకు "ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలా మరియు అక్కడ ఏమున్నదో అదే ప్రాతిపదికన" 18-09-2024**న విక్రయించబడతాయని ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

స్థిరాస్తి వివరాలు మరియు పూర్తి వివరణ

16188.00 చ.మీటర్ల విస్తీర్ణం కలిగి, గ్రామం కేసరటగి హోబ్లి కసబ తాలుకా గుల్బర్గా జిల్లా గుల్బర్గా పరిధిలో నండూర్ కేసరటగి ఇండస్ట్రియల్ ఏరియాలో సర్వే నం. 61లో ప్లాట్ నం. 198/Aగా పిలువబడే భూమి మరియు భవనం యావత్తు, **సరిహద్దులు: తూర్పు: ప్లాట్ నం.** 198/B, **పడమర: 18.00m వెడల్పు,** KIADB **రోడ్, ఉత్తరం: ప్లాట్ నం.** 211, **దక్షిణం:** 30 **మీటర్ల వెడల్పు** PWD **రోడ్.**

రిజర్వు ధర: రూ. 398.00 లక్షలు **బయానా: రూ. 39.80 లక్షలు**

బయానాను 17.09.2024న లేదా ఆలోగా సా.4.00 గం.కు డిపాజిట్ చేయవలెను. బ్యాంకుకు తెలిసినంత వరకు ఆస్తిపై ఎలాంటి తాకట్టు రుణభారాలు లేవు.

అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ (www.canarabank.com)లో ఏర్పాటు చేసిన **'ఇ-వేలం'** లింక్‌ను రిఫర్ చేయండి లేదా ఏదేని పనిరోజున కార్యాలయ వేళల్లో సంప్రదించండి: **చీఫ్ మేనేజర్, కెనరా బ్యాంక్, స్పెషలైజ్డ్ అస్సెట్ రికవరీ మేనేజ్‌మెంట్ బ్రాంచ్, హుబ్బల్లి, ఫోన్ నం. (9480696809, 9874084535, 7903600526 & 9008223722)**

తేది: 27-08-2024 **సం/- అధీకృత అధికారి**

శంషాబాద్ పట్టణంలోని సీతా హోటల్

ఒయో రూంలోకి వచ్చిన జంటలే లక్ష్యం

గదుల్లో సీక్రెట్ కెమెరాల ఏర్పాటు

అశ్లీల చిత్రాలు చూపించి.. బ్లాక్ మెయిల్

శంషాబాద్ రూరల్, ఆగస్టు 28: ఒయో రూంలోకి వచ్చిన జంటలను లక్ష్యంగా చేసుకున్న ఓ హోటల్ యజమాని.. ఆ గదుల్లో సీక్రెట్ కెమెరాలు ఏర్పాటు చేసి, వారిని బ్లాక్ మెయిల్ చేస్తున్న ఘటన శంషాబాద్ ఎయిర్‌పోర్టు పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్ బాలరాజు కథనం ప్రకారం.. శంషాబాద్ పట్టణంలోని హైదరాబాద్ – బెంగళూరు జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న ఓ భవనాన్ని ఒంగోలుకు చెందిన గణేశ్ అద్దెకు తీసుకొని.. సీతా గ్రాండ్ పేరుతో హోటల్ నిర్వహిస్తున్నాడు. గట్టుచప్పుడు కాకుండా గదుల్లోని స్విచ్ బోర్డుల్లో సీక్రెట్ కెమెరాలను ఏర్పాటు చేశాడు. హోటల్‌కు వస్తున్న యువతీ యువకులను లక్ష్యంగా పెట్టుకొని.. సీక్రెట్ కెమెరాల ద్వారా వారు సన్నిహితంగా ఉన్న వీడియోలను రికార్డు చేస్తున్నాడు. ఆ తర్వాత యువతీ యువకులకు ఫోన్‌చేసి మీ వీడియోలు ఉన్నాయి.. నేను అడిగినంత డబ్బులు ఇవ్వండి.. లేకుంటే సోషల్ మీడియాలో పెడుతానంటు భయపెడుతున్నట్లు ఓ జంట ఎయిర్‌పోర్టు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. దీంతో శంషాబాద్ పట్టణంలోని సీతా హోటల్‌ను సీజ్ చేసి, యజమాని గణేశ్‌ను అరెస్టు చేశారు. అతడి వద్ద ఉన్న రెండు సెల్‌ఫోన్లతో పాటు యువతీ యువకులకు సంబంధించిన వీడియోలను కూడా స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

నిఘా లేకపోవడంతో..

శంషాబాద్ పట్టణంలో వందల సంఖ్యలో హోటల్స్ (లాడ్జీలు) వెలుస్తున్నాయి. వాటిపై నిఘా లేకపోవడంతో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఎయిర్ పోర్టుకు సమీపంలో ఉండటంతో అద్దె గదులు భారీగా వెలిశాయి. గంటల వారీగా.. రోజుల వారీగా అద్దెకు గదులు తీసుకొని అసాంఘిగా కార్యకలాపాలు నిర్వహిస్తున్నారని స్థానికులు తెలిపారు. ఇప్పటికైనా శంషాబాద్ పట్టణంలోని హోటల్స్,(లాడ్జీలు)పై నిఘా పెట్టాలని కోరుతున్నారు.

కాంగ్రెస్ నాయకుల భవనమైతే..

సక్రమమవుతుందా?

తూతూ మంత్రంగా చర్యలు

రేకులు తీసి పక్కకు పెట్టిన జీహెచ్‌ఎంసీ

ఆర్కేపురం, ఆగస్టు 28: విజయవాడ జాతీయ రహదారి పక్కన యథేచ్ఛగా అక్రమ నిర్మాణం జరుగుతున్నా.. టౌన్ ప్లానింగ్ అధికారులు పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు వస్తున్నాయి. రహదారి పక్కన నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణం చేపడుతున్నట్లు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసినప్పటికీ.. అధికారులు ఆయారాం గయారాం అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. ఆర్కేపురం డివిజన్ అష్టలక్ష్మీ దేవాలయం ఆర్చి పక్కన కాంగ్రెస్ నాయకుడి అక్రమ నిర్మాణంపై స్థానికులు టౌన్ ప్లానింగ్ అధికారులకు ఫిర్యాదు చేశారు. బుధవారం టౌన్‌ప్లానింగ్ అధికారులు పోలీస్ సిబ్బందితో వచ్చి భవనంపై అదనంగా అక్రమంగా నిర్మాణం చేపట్టిన రేకుల షెడ్డును మాత్రమే తొలగించారు. రెండు వైపులా రోడ్లను ఆక్రమించి, సెట్ బ్యాక్ లేకుండా చేపట్టిన నిర్మాణాన్ని తొలగించలేదు. కేవలం రేకుల షెడ్డును మాత్రమే తొలగించారంటూ అధికారుల తీరు పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తూతూ మంత్రంగా రేకుల షెడ్డును మాత్రమే కూల్చివేశారని స్థానికులు మండిపడుతున్నారు. అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలంటూ స్వయంగా సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేయడంతో పాటు ఇటీవల హైడ్రా ద్వారా చర్యలు చేపడుతున్నప్పటికీ స్థానిక టౌన్ ప్లానింగ్ అధికారులు మాత్రం చేతి వాటానికి అలవాటుపడి అక్రమ భవన నిర్మాణంపై చర్యలు తీసుకోవడంలో అలసత్వం వహిస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. సదరు భవనం కాంగ్రెస్ పార్టీ నాయకుడిది కావడంతో తూతూ మంత్రంగా కూల్చివేసి వెళ్లారని స్థానికులు ఆరోపిస్తున్నారు. జోనల్ కమిషనర్ ఈ అక్రమ నిర్మాణంపై విచారణ చేపట్టి తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

అధికార పార్టీ నాయకుడైతే..?

ప్రధాన రహదారిపై నిబంధనలను ఉల్లంఘించి నిర్మిస్తున్న భవనం కాంగ్రెస్ పార్టీ నాయకుడిదని తెలుస్తుంది. స్థానికులు, ఇతర రాజకీయ పార్టీల నాయకులు ఆ భవనంపై ఎన్ని ఫిర్యాదులు చేసినా.. టౌన్ ప్లానింగ్ అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదు. ఏం జరిగిందో తెలియదు గాని.. బుధవారం ఉదయం జీహెచ్‌ఎంసీ అధికారులు చైతన్యపురి పోలీసులను వెంటబెట్టుకొని భవనం వద్దకు వచ్చారు. పెంట్ హౌస్‌పై నిర్మించిన షెడ్డు రేకులను తీసి పక్కన పెట్టి.. ఫొటోలు తీసి ఫోజులిచ్చారని స్థానికులు తెలిపారు.

అక్రమ నిర్మాణాన్ని కూల్చివేతకు వచ్చిన అధికారులతో వాగ్వాదానికి దిగిన భవన యజమాని

పోలీస్ డ్యూటా.. గొడ్లు కాసే పనా?

కానిస్టేబుల్‌ను మందలించిన డీసీపీ

వెట్టిచాకిరి చేయిస్తున్నావని తిరగబడ్డ కానిస్టేబుల్

పోలీసువర్గాల్లో కలకలం రేపిన తిరుగుబాటు

సిటీ కమిషనరేట్ పరిధిలో సర్వత్రాచర్చ

వెంగళరావునగర్, ఆగస్టు 28: సమయానికి ఠాణాకు రాలేదని ఒక కానిస్టేబుల్‌ను పరుషపదజాలంతో ఒక ఐపీఎస్ అధికారి మందలించడంతో ఆ కానిస్టేబుల్ తిరగబడ్డాడు. హైదరాబాద్‌లోని మధురానగర్ ఠాణాలో బుధవారం జరిగిన ఈ ఘటన నగర పోలీస్ వర్గాలలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. విశ్వసనీయ సమాచారం మేరకు.. మధురానగర్ పోలీస్‌స్టేషన్‌లో వెస్ట్ జోన్ డీసీపీ విజయ్‌కుమార్ రోల్‌కాల్ ఉదయం 10.30 గంటలకు ఉంటుందని స్టేషన్ సిబ్బందికి ఉదయం 9.19 నిమిషాలకు మేసేజ్ పంపించారు. ఈ రోల్‌కాల్‌కు ఠాణాలో పనిచేసే డి.తిరుపాల్‌నాయక్ ఆలస్యంగా వచ్చాడు. దీంతో డీసీపీ విజయ్‌కుమార్ 'యూజ్‌లెస్ ఫెలో.. డ్యూటీ ఇలాగేనా చేసేది.. పోలీస్ డ్యూటీ అనుకున్నావా.. గొడ్లు కాసే పని అనుకున్నావా..ఇంతసేపు ఎక్కడికి పోయావు.. ప్రభుత్వం నుంచి జీతం తీసుకుంటున్నావుగా..డ్యూటీ సరిగా చేయవా?' అంటూ మందలించాడు. ఆ కానిస్టేబుల్ బ్యారక్ గదిలోకి వెళ్లి సివిల్ డ్రెస్ నుంచి పోలీస్ దుస్తులు వేసుకొని తిరిగి అక్కడకు వచ్చి..'అరేయ్ .. నువ్వే యూజ్‌లెస్ ఫెలోరా..! ఎన్ని మాటలు అంటావురా నన్ను.. బయట పనిచేస్తే ఇంత కంటే ఎక్కువ జీతం వస్తుందిరా' అంటూ డీసీపీపై కానిస్టేబుల్ చిందులు తొక్కాడు. డీసీపీకి దగ్గరగా వచ్చి 'నా భార్యకు డెలివరీ అయితే ఉండాల్సి వచ్చిందిరా..! నా భార్యను నేను కాకుంటే ఎవరు చూసుకుంటార్రా.. ఇచ్చే జీతం కంటే పనెక్కువ చేయించుకుంటున్నావుర్రా ..!' అనగానే తిరుపాల్‌నాయక్‌ను డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ రవికుమార్ అడ్డుకుని స్టేషన్ నుంచి బయటకు లాక్కెళ్లాడు. ఈ తతంగమంతా పంజాగుట్ట ఏసీపీ మోహన్‌కుమార్ తన ఫోన్‌లో రికార్డ్ చేశారు. సిబ్బంది ముందు కానిస్టేబుల్ తిరగబడడడంతో డీసీపీ విజయ్‌కుమార్‌కు ఇబ్బందిగా అనిపించి ఇన్‌స్పెక్టర్ గదిలోకి వెళ్లిపోయాడు. ఇటీవల మధురానగర్‌లో వ్యభిచార గృహాల నుంచి పోలీసుల వసూళ్లపై ఆరా తీసి, జాగ్రత్తగా విధులు నిర్వహించాలని, నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సిబ్బందితో ఈ విషయాలు మాట్లాడుతున్నప్పుడే కానిస్టేబుల్ డీసీపీపై తిరగబడ్డట్టు సమాచారం. ఈ విషయంపై పోలీస్ ఉన్నతాధికారుల దృష్టికి తీసికెళ్లినట్టు తెలిసింది. డీసీపీపై దూషణకు దిగిన కానిస్టేబుల్‌పై క్రమశిక్షణ చర్యలు తీసుకునేందుకు అధికారులు సిద్ధమయ్యారు.

విద్యార్థులు వ్యసనాలకు గురికావద్దు

రాచకొండ సీపీ సుధీర్‌బాబు

ఘట్‌కేసర్, ఆగస్టు 28: విద్యార్థులు ఎలాంటి వ్యసనాల వైపు వెళ్లకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని రాచకొండ సీపీ సుధీర్ బాబు అన్నారు. బుధవారం పోచారం మున్సిపాలిటీ యంనంపేటలోని శ్రీనిధి ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్ మొదటి సంవత్సరం విద్యార్థులకు ఓరియంటేషన్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి సీపీ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. డ్రగ్స్ సరఫరా చేసినా, ఉపయోగించినా ఆరు నుంచి పదేండ్ల వరకు జైలు శిక్ష పడే అవకాశం ఉన్నదన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సీఈఓ కేటీ.అభిజిత్ రావు, మాజీ డైరెక్టర్ నర్సింహారెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ సీహెచ్.శివారెడ్డి, కళాశాల హెచ్‌ఓడీలు, అధ్యాపకులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జాయింట్ కలెక్టర్‌ను కస్టడీకి అప్పగించాలి

వారం రోజుల కస్టడీకి ఇవ్వాలని ఏసీబీ పిటిషన్ దాఖలు

నాంపల్లి కోర్టులు, ఆగస్టు 28 (నమస్తే తెలంగాణ): జాయింట్ కలెక్టర్ భూపాల్‌రెడ్డిని, సీనియర్ అసిస్టెంట్ మధుసూదన్‌రెడ్డిని వారం రోజులపాటు పోలీసుల కస్టడీకి అప్పగించాలని కోరుతూ ఏసీబీ దాఖలు చేసిన పిటిషన్‌పై వాదనలు ముగిశాయి. బుధవారం తీర్పు కోసం రిజర్వు చేసినప్పటికీ, ఉత్తర్వుల జారీ కోసం గురువారానికి వాయిదా వేస్తూ ఏసీబీ కోర్టు జడ్జి ఆదేశాలు జారీ చేశారు. ఇరువర్గాల తరఫున వాదనలు విన్న అనంతరం.. గురువారం తీర్పు కోసం రిజర్వు చేసింది. వారిద్దరి నుంచి పూర్తి సమాచారాన్ని సేకరించాల్సి ఉన్నదని పీపీ వాదించారు. విచారణ కొనసాగుతున్నదని, ఈ కేసుకు కావాల్సిన సాక్ష్యాధారాలను, వారి వాంగ్మూలాలను నమోదు చేయాల్సి ఉన్నదని పీపీ కోర్టుకు తెలిపారు. బాధితుడు ముత్యంరెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా వీరిద్దరినీ పట్టుకున్న విషయం తెలిసిందే. సీనియర్ అసిస్టెంట్ మధుసూదన్‌రెడ్డి రూ.8 లక్షలు డిమాండ్ చేసినట్టు బాధితుడు ఫిర్యాదులో పేర్కొన్నారని, ధరణి వెబ్‌సైట్‌లో ప్రొహిబిటెడ్ లిస్ట్ నుంచి 14 గుంటల భూమిని తొలగించాలని కోరడంతో ఈ పని పూర్తి చేసేందుకు సదరు డబ్బులను స్వీకరించారనే ఆరోపణలు, తదితర సమాచారం కోసం కస్టడీకి కోరుతున్నట్టు వివరించారు. సీనియర్ అసిస్టెంట్‌ను ఏసీబీ అధికారులు సంప్రదించగా.. జాయింట్ కలెక్టర్ ఆదేశానుసారం తాను రూ. 8 లక్షలు డిమాండ్ చేశానని తెలిపినట్టు విచారణలో వెల్లడైందని, మరింత సమాచారాన్ని రాబట్టాల్సి ఉన్నదన్నారు. నిందితులిద్దరూ రిమాండ్ ఖైదీలుగా చంచల్‌గూడ జైలులో కొనసాగుతున్నారు.

ఓపెన్ డిగ్రీ పాస్ చేయిస్తా..

ఇంటి దగ్గరలోనే సెంటర్ వేయిస్తానంటూ..

లక్షలాది రూపాయలు వసూలు

వందలాది మంది విద్యార్థులకు బురిడీ

బోర్డు తిప్పేసిన విద్యా సంస్థ

పోలీసులను ఆశ్రయించిన బాధితులు

ఖైరతాబాద్, ఆగస్టు 28: పిల్లల చదువు కోసం తల్లిదండ్రుల పడే తాపత్రయాన్ని ఓ మోసగాడు క్యాష్ చేసుకున్నాడు. ఉత్తుత్తి అకాడమీని స్థాపించి.. లక్షలాది రూపాయలు వసూలు చేసి బోర్డు తిప్పేశాడు. దీంతో లబోదిబోమంటూ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పోలీసులను ఆశ్రయించారు. పంజాగుట్ట పోలీసుల కథనం ప్రకారం.. మల్కాజిగిరి నివాసి కోట్ల సుధాకర్ రెడ్డి అలియాస్ సునీల్ కుమార్ రెడ్డి అలియాస్ సురేశ్‌కుమార్ రెడ్డి (55) అమీర్‌పేటలో విజేత ఎడ్యుకేషన్ అకాడమీ పేరుతో గతేడాది ఓ కార్యాలయం తెరిచాడు. టెన్త్ పాసైన వారికి నేరుగా ఓపెన్ డిగ్రీ చేయించడంతో పాటు అభ్యర్థుల నివాస ప్రాంతాల్లోనే సెంటర్ వేయిస్తానంటూ ప్రచారం చేసుకున్నాడు. ఇంజినీరింగ్ సీట్లు సైతం మేనేజ్‌మెంట్ కోటాలో ఇప్పిస్తానంటూ ప్రకటనలు జారీ చేశాడు. దీంతో చదువుపై ఆసక్తి ఉన్న విద్యార్థులు, వారి తల్లిదండ్రులు విజేత ఎడ్యుకేషన్ అకాడమీని సంప్రదించారు. డిగ్రీకి ఓ రేటు, ఇంజినీరింగ్ సీటుకు ఇంకో రేటు చెప్పాడు. ఒక్కొక్కరూ లక్ష నుంచి ఆపై కూడా చెల్లించారు. అయితే, రోజులు, నెలలు గడుస్తున్నా సీట్లు కేటాయించకపోగా, ఫోన్ చేసినా స్పందన కరువైంది. దీంతో బాధిత తల్లిదండ్రులు ఆ అకాడమీ కార్యాలయానికి వెళ్లి చూడగా, బోర్డు తిప్పేసినట్లు గుర్తించారు. దీంతో ఒక్కొక్కరిగా పంజాగుట్ట పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదులు చేస్తున్నారు. నగరానికి చెందిన బి.మోహన్‌రెడ్డి ఫిర్యాదు మేరకు పోలీసులు కోట్ల సుధాకర్ రెడ్డిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సుధాకర్ రెడ్డి పాత నేరస్తుడే..

ఓపెన్ డిగ్రీ పరీక్షా సెంటర్‌ను నివాసానికి దగ్గరలో వేయిస్తానని, మేనేజ్‌మెంట్ కోటాలో ఇంజినీరింగ్ సీట్లు ఇప్పిస్తానంటూ విద్యార్థులను మోసగించిన సుధాకర్ రెడ్డి పాత నేరస్తుడేనని పోలీసులు చెబుతున్నారు. 2012లో టెన్త్, ఇంటర్‌లో ఫెయిల్ అయిన వారికి రీ వాల్యుయేషన్ చేయించి పాస్ చేయిస్తానంటూ పలువురిని నమ్మించి డబ్బులు దండుకొని మోసగించగా, చైతన్యపురి పీఎస్‌లో కేసు నమోదైనట్లు పోలీసులు తెలిపారు. సుమారు 200 మందికి పైగానే మోసం చేశాడని, డబ్బులు సైతం అతడి వద్ద పనిచేసే టెలీకాలర్స్, ఆఫీస్ అసిస్టెంట్ల ఖాతాల్లో జమ చేసుకొని.. వారి వద్ద నుంచి విత్‌డ్రా చేసుకున్నట్లు తమ దర్యాప్తులో తేలిందని పోలీసులు పేర్కొన్నారు.

సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ అపార్ట్‌మెంట్‌లో అగ్నిప్రమాదం

మూసాపేట, ఆగస్టు 28: కూకట్‌పల్లి సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ అపార్ట్‌మెంట్‌లో అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో ఓ ఆఫీస్‌లోని రికార్డులు, కంప్యూటర్ పరికరాలు కాలి బూడిదయ్యాయి. స్థానికుల కథనం ప్రకారం.. మూసాపేట గూడ్స్‌షెడ్ రోడ్డులోని దాసయ్య ప్లాజాలో కూకట్‌పల్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఉంది. ఆఫీస్ ఆవరణలో డాక్యుమెంట్ రైటర్స్‌కు సంబంధించిన షట్టర్లు ఉన్నాయి. అందులోని ఓ షట్టర్‌లో వినయ్ కుమార్ గౌడ్‌కు చెందిన 'మీసేవ' కేంద్రం ఉంది. మీసేవ నుంచి ఒక్కసారిగా పెద్దఎత్తున మంటలు ఎగిసిపడుతుండటాన్ని స్థానికులు గమనించారు. వెంటనే వారు సనత్‌నగర్ అగ్నిమాపక శాఖ సిబ్బందికి సమాచారమిచ్చారు. దీంతో వారు సకాలంలో వచ్చి మంటలు ఆర్పివేశారు. ఈ ఘటనలో ఆఫీస్‌లోని కంప్యూటర్లు, రికార్డులు, ఇతర సామగ్రి బూడిదైంది. ఈ ప్రమాదం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా జరిగిందని భావిస్తున్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

ASTROLOGY

★శ్రీ దుర్గా వాస్తు & ఆయుర్వేదము: వివాహంకాని యువతీ యువకులకు సదవకాశం. 21 రోజుల్లో ఫలితం చూపబడును. Ph: 9640405225. NT-336709

PACKERS & MOVERS

★Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927. NT-332636

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-332623

CHITS

★కపిల్ చిట్స్ (Since 44 Years)లో 10, 25 లక్షలు, 30 లక్షలు, 50 లక్షలు & 1 కోటి రూపాయల చిట్స్ కలవు. Vacant చిట్స్ కలవు. సంప్ర: 8464919899. NT-333101

OLD AGE HOME

★వృద్ధులు, Rtd. ఎంప్లాయీస్ విలాసవంతమైన గదులు, లిఫ్ట్, మేడిపల్లి, 24/7 మెడికల్ సర్వీస్. ఉప్పల్ మరియు ECIL-కీసర రోడ్, చీర్యాల 'X' రోడ్, భోజన వసతితో. ఫోన్: 7981467036, 9391039990, 9515474083. NT-331709

PLOT FOR SALE

★కలింగనగర్ హైవే ఫేస్ ఫేసింగ్‌కి DTCP ఓపెన్ ప్లాట్స్ బెంగళూర్ హైవేకి అతి దగ్గరలో అతి తక్కువ ధరలకే ప్లాట్స్ అమ్మబడును, బ్యాంకు లోన్ Available, Ph: 8885731233, 9948033142. NT-326216

★షాద్‌నగర్ @ కేశంపేట్‌లో DTCP లేఔట్‌లో, ఫుల్ డెవలప్‌మెంట్స్‌తో 40 EMI పద్ధతిలో 75 గజాల ఓపెన్ ప్లాట్స్ కలవు. నెలకు 10 వేలు మాత్రమే. డైరెక్ట్ కంపెనీ ఆఫర్. సైట్ విజిట్ కొరకు: 9949695027. NT-331722

★ఔషపూర్ & కేపాల్ దగ్గరలో 100 ఫీట్ రోడ్ ఫేసింగ్‌తో HMDA ప్రాజెక్ట్, 70% బ్యాంకు లోన్‌తో కలదు. స్పాట్ రిజిస్ట్రేషన్. సంప్రదించండి: 9494810299. NT-339550

★Plot for Sale at Shadnagar, Mahabubnagar, Bhuthpur, Bhongir, HMDA, MUDA, DTCP and Farm Site's for Reasonable Price, EMI also available. Ph: 9392333567. NT-336704

PLOT FOR SALE

★ఘట్‌కేసర్‌కి అతి దగ్గరలో HMDA ప్లాట్లు తక్కువ ధరకు కలవు. ఇప్పుడే ఇళ్లు కట్టుకోవచ్చు. బీబీనగర్ & భువనగిరి వద్ద HMDA ప్లాట్లు కలవు. 9704695889, 9505980640. NT-332587

★DTCP Layout @ Nandiwanaparthy (Yacharam) 10,299/- per Sq.yd.; YDTA Layout Yadagirigutta 9,299/- per Sq.yd. Call for more Details: 9553147826. NT-325791

★విజయవాడ హైవే ఫేసింగ్, చౌటుప్పల్, RRR దగ్గర HMDA 17,500/- గజం, DTCP 8,500/- గజం మరియు ఫాంల్యాండ్స్ 121 గజాలు 6 లక్షలు మాత్రమే. ఫోన్: 8688114785. NT-331727

HMDA PLOTS

★ఔషపూర్ కేపాల్ ఎయిమ్స్ దగ్గరలో 100 ఫీట్ రోడ్ ఫేసింగ్ లేఔట్ & 70% బ్యాంక్ లోన్ సౌకర్యంతో అన్ని రకాలుగా అభివృద్ధి చెందిన మా HMDA ప్రాజెక్టులో ప్లాట్లు కొనే సువర్ణ అవకాశం. మొదటి 5 ప్లాట్ల బుకింగ్‌కు 5 గ్రాముల బంగారం ఉచితం. సంప్ర: శంకర్-9848028322. NT-336701

FARM HOUSE FOR SALE

★DTCP RERA Approved Layoutలో కస్టమర్ ఇండివిడ్యుయల్ ఫామ్‌హౌస్ 65 లాక్స్ మాత్రమే. Tinny హౌస్, స్విమ్మింగ్‌పూల్, మంత్లీ రెంటల్: 25,000rs. 6304274859. NT-339543

WANTED

★అర్జెంటుగా హౌస్‌కీపింగ్ సూపర్‌వైజర్స్, సెక్యూరిటీ గార్డ్స్ మరియు కార్ డ్రైవర్స్ కావలెను. సంప్ర: 9392663777, 9246663777. NT-336703

★ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో మార్కెటింగ్ చేయుట కొరకు స్త్రీ, పురుషులు, గృహిణులు, రిటైర్డ్, విఆర్ఎస్ మరియు ఎల్ఐసి వారు కావలెను. (పూర్తిరోజు), (కొంత సమయం). వయస్సుతోకానీ చదువుతోకానీ సంబంధం లేదు. అర్హత, అనుభవాన్నిబట్టి హోదా నిర్ణయించబడును. సంప్రదించండి: 8317650709. NT-336708

★రెడీమిక్స్ ప్లాంట్ కొరకు ఎలక్ట్రికల్ వర్క్స్ తెలిసిన 2-3 సంవత్సరాల అనుభవం వున్న ఇండస్ట్రియల్ ఎలక్ట్రీషియన్ కావలెను. అర్హత: ITI(Electrical), వర్క్ లొకేషన్: గండి మైసమ్మ, హైదరాబాద్. సంప్రదించగలరు: 8978192187. NT-36

★డ్రైవర్ అవసరం! హైదరాబాద్‌లో ఎవరెస్ట్ ఫ్లిట్ CNG కార్ డ్రైవ్ చేయండి మరియు నెలకు Rs. 25,000* సంపాదించండి!! +91 9324912075 కి కాల్ చేయండి. NT-075

CHANGE OF NAME

★నేను, సయీదా సమీర్ ఉన్నిస్సా, D/o. సయ్యద్ సయీద్ అహ్మద్, R/o. 18-13-8/A/16/H/624/A, అల్ మదీనా అపార్ట్‌మెంట్స్, బండ్లగూడ, చాంద్రాయణగుట్ట, హైదరాబాద్, తెలంగాణ-500 005. నా పేరును "సైదా సమీరా ఉన్నిస్సా"గా మార్చుకోవాలని అనుకుంటున్నాను. NT-331674

★I, M.V. SRINIVAS RAO, S/o. M.V. Venkata Swamy, R/o. 1-5-698/1, Bhavani Nagar,